# Official Spokesperson's response to a media query seeking reaction to recent developments in Libya

June 24, 2020

# లిబియాలో ఇటీవలి పరిణామాలపై ప్రతిస్పందన కోరుతూ మీడియా అడిగిన ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూన్ 24, 2020

**లిబియాలో ఇటీవలి పరిణామాలపై ప్రతిస్పందన కోరుతూ మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

"లిబియాలో కొనసాగుతున్న సంఘర్షణ మరియు అస్థిరత్వం అనేది అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్న అంశం. లిబియాలో జరుగుతున్న ఘర్షణలు అన్నింటినీ తక్షణం విరమించే దిశగా చేసే ప్రయత్నాలకు మేము మద్దతిస్తాం. ఈ దిశగా 19 జనవరి 2020న జరిగిన బెర్లిన్ అంతర్జాతీయ సదస్సు, అలాగే 6 జూన్ 2020న చోటుచేసుకున్న కైరో డిక్లరేషన్ సహా, ఇటీవలి అంతర్జాతీయ ప్రయత్నాలను మేము గుర్తించాం. ఈ ప్రయత్నాలన్నీ కూడా లిబియా సార్వభౌమత్వం, ఐక్యత మరియు భౌగోళిక సమగ్రతను పరిరక్షిస్తూనే, లిబియా ప్రజల న్యాయమైన ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని, అంతర్ లిబియా చర్చల ద్వారా ఒక శాంతియుతమైన పరిష్కారాన్ని అందిస్తాయని మేము భావిస్తున్నాం."

**న్యూఢిల్లీ**
**జూన్ 24, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.